# తెలుగు సామెతలు

బాలగురువులు

ఊక దంపితే బియ్యం రావు.

గుడ్డి ఎద్దు చేలో పడ్డట్టు.

ఒళ్ళో పెడుదునా? దళ్ళో పెడుదునా?

కోటి విద్యలు కూటి కొరకే అన్నట్లు.

అందని ద్రాక్ష పండ్లు పుల్లన.

అడవి కాచిన వెన్నెల.

అడిగేవాడికి చెప్పేవాడు లోకువ.

అత్తమీద కోపం దుత్త మీద చూపినట్లు.

తింటే ఆయాసం, తినకుంటే నీరసం.

తింటే గారెలు తినవలె, వింటే భారతం వినవలె.

పొరుగింటి పుల్లకూర రుచి.

మంది ఎక్కువైతే మజ్జిగ పలుచన.

కొండవీటి చాంతాడు.

కుక్క కాటుకు చెప్పుదెబ్బ.

చూపులకు సుందరి మాటలకు మంధర.

కొత్త ఒక వింత, పాత ఒక రోత.

నోరు మంచిదయితే, ఊరు మంచి దవుతుంది.

పగ బట్టిన త్రాచు.

బాదరాయణ సంబంధం.

లేడికి లేచిందే ప్రయాణం.

వెదుకబోయిన తీగ కాలికి తగిలినట్లు.

ఆర్చేవారే గాని తీర్చే వారు లేరు.

చెట్టెక్కించి నిచ్చెన తీసినట్టు.

దీపముండగానే ఇల్లు చక్కబెట్టుకోవాలి.

చేట భారతం.

మంత్రాలకు చింతకాయలు రాలునా?

తిట్టే నోరు, తిరిగే కాలు ఊరకుండవు.

నిప్పులేనిదే పొగరాదు.

నిజం మాట్లాడితే నిష్ఠూరం.

తనదాకా వస్తేగాని తెలియదు.

ఇక్కడ మునిగి అక్కడ తేలినట్లు.

అయిపోయిన పెండ్లికి మేళం ఎందుకు?